# డల్లాస్‌లో అలరించిన సంగీత కచేరీ



డల్లాస్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (టాన్‌టెక్స్) సంయుక్త ఆధ్వర్యంలో డల్లాస్‌లో నిర్వహించిన కర్ణాటక సంగీత కచేరీ ఆహూతులను విశేషంగా అలరించింది. కార్యక్రమానికి 'తానా' ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ తోటకూర, 'టాన్‌టెక్స్' సాంస్కృతిక సంఘం ప్రతినిధి డాక్టర్ సుబ్బారావు పొన్నూరు సారథ్యం వహించారు. ముఖ్య అతిథి, సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్యకుమారిని 'టాన్‌టెక్స్' సాహిత్య కమిటీ ప్రతినిధి డాక్టర్ నరసింహారెడ్డి ఉరిమిండి సభకు పరిచయం చేశారు. మృదంగం కళాకారుడు గోపాల్ పోనంగి, శ్రీనివాస్ పొన్నప్పన్, వయొలనిస్ట్ నరసింహ కిక్కెరి, ఎస్. మహదేవప్ప సూర్యకుమారి వాయిద్యానికి సహకరించారు. సూర్యకుమారి స్వరపరిచిన పాటలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. లక్ష్మి గుంటూరి, శాంత పులిగండ్ల, రామ్ యలమంచిలి పాల్గొన్నారు. 'తానా', 'టాన్‌టెక్స్' కార్యవర్గం, సూర్యకుమారి వాయిద్య బృందాన్ని ఘనంగా సత్కరించింది.